@vaartanews @mvnewstv www.mivaartanews.com

# మన వార్త

TGBIL/25/A0512

AP EDITION

ప్రతి అక్షరం... ప్రజల కోసం

విజయవాడ

గురువారం 1 అక్టోబర్ 2026

సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

## రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- మద్దతు ధర పెంచాక రూ.2,610కు చేరిన క్వింటా గోధుమలు
- దిల్లీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- దిల్లీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏఐ సాయం తీసుకుంటామన్న అశ్వినీ వైష్ణవ్



## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

- భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక
- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి






## ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

- ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ
- వాణిజ్యం నుంచి రక్షణ వరకు కీలక అంశాలపై చర్చ
- ఫోన్‌లో మాట్లాడుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై సమీక్ష
- అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి భద్రతలపైనా చర్చలు!



## యువత మార్పు కోరుకుంటోంది

- యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం
- క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు.. ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
- అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
- పెట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ

**అమరావతి**

యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా- మిగతా3లో

## పేదలందరూ ఆనందంగా ఉంటే అదే
# నిజమైన అభివృద్ధి




- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం స్వర్ణాంధ్ర సాధనకు తొలి మెట్టు
- అలాంటి అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి పేదవారికీ గృహకల్పనతో శాశ్వత భద్రత కల్పించడాన్ని బాధ్యతగా తీసుకున్నాం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నాం
- "ఇంటిపట్టా అనేది పేద ప్రజల దశాబ్దాల కల

**అమరావతి**

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి, నిరంతరం జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని పంటలకు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌కు రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఏర్పాటు చేసిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు వేదికపై ఏర్పాటు చేసిన స్టేజ్‌పై నడిచి ప్రజలకు అభివాదం చేశారు. స్టేజ్‌పై సీఎం వెంట మంత్రులు సత్యకుమార్, మనోహర్ ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో - మిగతా3లో



## ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా
# 2న 'జైల్ భరో'

- అభిజిత్ దీప్కే పిలుపు
- జైల్ భరో ఆందోళన్ నిరసన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని దీప్కే విజ్ఞప్తి
- అక్టోబర్ 4న ఠాక్రే సోదరుల భారీ మార్చ్

## సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే
# ప్రభుత్వ లక్ష్యం

- పేదలకు గరిష్ఠ ప్రయోజనం.. పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- సంక్షేమ పథకాల కన్వర్జెన్స్‌తో పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని సీఎం ఆదేశం
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఐఐఎం, ఐఐటీల్లో శిక్షణ ఇచ్చే అంశంపై పరిశీలన
- పీ4 కార్యక్రమం పర్యవేక్షణకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ఏర్పాటు
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచన



**అమరావతి**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేయడం ద్వారా పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పాలనలో నాణ్యత, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఐఐఎం, ఐఐటీల వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం 'పేదల సేవలో – సంక్షేమ కార్యక్రమాల కన్వర్జెన్స్' అనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన - మిగతా3లో




## ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం

- దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయం వరకు విపక్ష ఎంపీల ప్రదర్శన
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసిన కూటమి

## ఏపీలో సర్ గడువు
# పొడిగింపు

- అధికారులకు కీలక ఆదేశాలు
- అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం
- అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం
- కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం. కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. - మిగతా3లో

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం....

**కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు**



**గుడివాడ సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** గుడివాడ ఆధ్యాత్మిక వైభవంలో భీమేశ్వర స్వామి ఆలయానికి విశిష్ట స్థానం:ఎమ్మెల్యే రాముగుడివాడ పట్టణంలోని బంటుమిల్లి రోడ్డులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన ధర్మకర్తల కమిటీ చైర్మన్‌గా పట్టపు చిన్నాతో పాటు ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.ప్రమాణ స్వీకారం అనంతరం నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు, ఆలయ అధికారులు, భక్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీ భీమేశ్వర స్వామివారూ, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్మకర్తల కమిటీ అభినందన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడ పట్టణ ఆధ్యాత్మిక వైభవంలో శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ ఆలయం భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధర్మకర్తల కమిటీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దాతలు, భక్తులు,అందరి భాగస్వామ్యంతో ఆలయ వైభవాన్ని మరింత పెంచేలా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాల కల్పనకు నూతన కమిటీ కృషి చేయాలని అన్నారు. శ్రీ భీమేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాబోయే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులుగా పెన్నేరు విశ్వనాథ్ రావు, తీళ్ళ సూర్యనారాయణ, దొండపాటి నాగరాజు, గేదల కళ్యాణి, వి మాధురీ లత, వై సుశీల, మాదాల సునీత, ముప్పిడి ఉమ, పాతపాటి శ్రీవిద్య ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, దేవదయ శాఖ ఇన్స్పెక్టర్ వి.సుధాకర్, ఆలయ ఈవో కందుల గోపాలరావు,టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, పోలాసి ఉమా, ముల్లపూడి రమేష్, దేవరపల్లి కోటి, కోడూరు ప్రభు, చిట్టిబాబు, గడ్డం దాస్, జబీన్, సయ్యద్ గఫార్, బిజెపి నాయకులు అంగడాల సతీష్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, కనకదుర్గ,, కల్పన, విజయ, నాగరాణి, వెంకటేష్, సాయి పవన్, సుంకర వెంకట్, కిరణ్, ప్రసాద్, దేవదాయ శాఖ అధికారులు, దేవాలయ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఈవో గోపాలరావు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సందర్బంగా అమాయకులపై అక్రమ కేసులు నమోదు

**వైసీపీ అధినేత జగన్ కు వివరించిన పార్టీ నాయకులు**



**అంబాజీపేట, సెప్టెంబర్ 30 ( మీ వార్త విలేఖరి ):** మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు పి గన్నవరం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త గన్నవరపు శ్రీనివాసరావు, సి ఈ సి సభ్యులు పేరి కామేశ్వరరావు,మండల వైసీపీ అధ్యక్షులు విత్తనాల శేఖర్, సోషల్ మీడియా అధ్యక్షులు కాంగ్రేగుల దుర్గ తాడేపల్లి లోని బుధవారం అయన స్వగృహం లో కలిశారు.గంగలకుర్రు వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన ఘర్షణలో ఒక వర్గానికి సంబందించిన వారి పై కూటమి నాయకుల ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారని జగన్ కు వివరించారు. వేరే వర్గానికి కొమ్ముకాస్తూ అమాయకులు పై తప్పుడు కేసులు పెట్టడం వల్ల వాళ్ళ భవిష్యత్తు కు భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని జగన్ కు వివరించారు. పార్టీ పరంగా బాధితులకు అండగా ఉంటామని న్యాయపరంగా తప్పుడు కేసులు నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని జగన్ హామీ ఇచ్చినట్లు శేఖర్ తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ బరిలో పీతా సుబ్రహ్మణ్యం



**కోరుకొండ సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల్లో కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను పోటీ చేయనున్నట్లు పీతా సుబ్రహ్మణ్యం తెలిపారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆశీస్సులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని కూటమి నాయకులు, ప్రజల మద్దతు తనకు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే జంబూపట్నం గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.ఇప్పటికే పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రజల క్షేమాన్ని అడిగి తెలుసుకుంటూ, తనకు తోచిన విధంగా సహాయసహకారాలుఅందిస్తున్నానని పీతా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే మరింత విస్తృతంగా ప్రజాసేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అంగన్వాడి వర్కర్లను ఆశా వర్కర్లను ఘనంగా సత్కరించిన కూటమి నాయకులు...

**ఎల్ ఎన్ డి పేటలో అంగన్ కా ఉత్సవ్ -- సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం.**



పోలవరం మీ వార్త సెప్టెంబర్ 30పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట గ్రామంలో నిర్వహించిన "అంగన్ కా ఉత్సవ్" కార్యక్రమంలో పాల్గొని, నిస్వార్థ సేవలు అందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మరియు ఆశా వర్కర్లను బిజెపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య,ఆరోగ్యం,పోషణ,పిల్లల ఎదుగుదల, తల్లిదండ్రులకు అవగాహన,వంటి అంశాల్లో అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారు కొనియాడారు.సేవా సంకల్ప అభియాన్లో భాగంగా వారి సేవలను గుర్తించి, సమాజంలో వారికి మరింత గౌరవం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోలవరం మండలం ప్రెసిడెంట్ కరిబండి నాగేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ గంట శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా ఉపధ్యక్షులు సింహాద్రి కళ్యాణ్ పృధ్విరాజ్,చల్లా వెంకటేశ్వరరావు, పోలవరం మండలం జనరల్ సెక్రటరీ టీడీపీ సీనియర్ నాయకులు గుబ్బ రాంబాబ,టీడీపీ గ్రామ ప్రెసిడెంట్ ఇళ్ల సత్యనారాయణ, బీజేపీ సీనియర్ లీడర్స్ మాతు అయ్యప్ప, ఇళ్ల వెంకటేశ్వరరావు,ఇళ్ల వరలక్ష్మి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోజన నాణ్యతలో రాజీ వద్దు ఎంపీడీ



**కుకునూరు సెప్టెంబర్ 30 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండల పరిధిలోని అమరవారం ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో నాగరాజు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మేనో ప్రకారంగా విద్యార్థులకు రుచికరమైన వేడి వేడి ఆహారాన్ని అందించాలని అలాగే ఈరోజు చేసిన మెనూ ప్రకారం భోజనం కూరలు చాలా రుచికరంగా ఉన్నాయని ఆ విధంగానే ప్రతిరోజు మంచి భోజనం అందించాలని అప్పుడు మాత్రమే విద్యార్థులు చక్కగా చదువుకోవడానికి ఆసక్తి చూపుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు పంచాయతీ కార్యదర్శి మహేష్ సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మధురపూడిలో రూ.1.29 కోట్లతో నూతన రహదారి నిర్మాణపనులకుశంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బత్తుల, రుడా చైర్మన్ బొడ్డు



**కోరుకొండ సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి )** తూర్పుగోదావరి జిల్లా రాజానగరంనియోజకవర్గం కోరుకొండ మండలంలోనూ వేగవంతంగా రహదారుల పునర్నిర్మాణాలనురాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులుబత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరిలు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగానే బుధవారం నియోజకవర్గంలోని కోరుకొండ మండలంలో రూ.1.29 కోట్ల వ్యయంతో మధురపూడి దుర్గమ్మ గుడి నుండి గాడాల తొర్రేడు ఆర్ డి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. రాజానగరంనియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని, ప్రతి గ్రామాన్ని సురక్షితమైన నాణ్యమైన రహదారులతో అనుసంధానించడమే తమ ప్రాథమిక కర్తవ్యమని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో రూ.1.29 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. మధురపూడి దుర్గమ్మ గుడి వద్ద నుండి గాడాల తొర్రేడు ఆర్ డి రోడ్డు మార్గం స్థానిక ప్రజల రాకపోకలకు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అత్యంత కీలకమైనదని,గత కొంతకాలంగా దెబ్బతిన్న ఈ రహదారి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను పారద్రోలేందుకు రూ.1.29 కోట్లు నిధులు కేటాయించి ఈ పనులను ప్రారంభించామన్నారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించేది లేదని, పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృధా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి, నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, మండల స్థాయి అధికారులు, జనసేన,తెలుగుదేశం,బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లాప్ మిత్రులకు వైద్య పరీక్షలు.. ఘన సన్మానం




**వేలేరుపాడు సెప్టెంబర్ 30 (మి వార్తా ప్రతినిధి)** వేలేరుపాడు మండలంలో క్లాప్ మిత్రులకు పీహెచ్‌సీ వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లాప్ మిత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో క్లాప్ మిత్రులను ఘనంగా సన్మానించి, వారు అందిస్తున్న సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో క్లాప్ మిత్రులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి సేవలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తిరుపతి/తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి కి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీ కాళహస్తి పుణ్య క్షేత్రాన్ని సందర్శించారు.ఇక్కడ కూడా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే బొలిశెట్టి కి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట నవాబ్ పాలెం సొసైటీ అధ్యక్షుడు అడపా ప్రసాద్, కడియద్ద జనసేన నాయకుడు దుర్గారావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలు హాస్యాస్పదం: నల్లా పవన్ కుమార్

**ఎన్నికల ప్రక్రియపై అనవసర,అసత్య ఆరోపణలు చేయడం సరికాదు**

**రాష్ట్ర అభివృద్ధికి భారీగా పెట్టుబడులు, గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 30**
ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో గందరగోళం సృష్టించే విధంగా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ విమర్శించారు. బుధవారం అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు పరస్పర విరుద్ధంగా ఉంటున్నాయని విమర్శించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ా×=) సందర్భంగా దేశవ్యాప్తంగా ా×= తొలగించాలని , ఓట్లను తిరిగి నమోదు చేయాలని రాహుల్ గాంధీ కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అనర్హులు, మరణించిన వ్యక్తులు, డూప్లికేట్ నమోదులు,అక్రమ చొరబాటుదారులు ఇతర కారణాలతో తొలగింపులు జరుగుతాయని, వీటిని మొత్తం అర్హులైన ఓటర్ల తొలగింపుగా చిత్రీకరించడం సరికాదని అన్నారు. ా×=పై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణ చట్టబద్ధమైన ప్రక్రియలో భాగమేనని చెబుతోంది. దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లు తొలగించబడ్డాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై నల్లా పవన్ కుమార్ స్పందిస్తూ.. నిజంగా అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోయి ఉంటే, సంబంధిత వ్యక్తులు తమ ఓట్లు లేవని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్లను జాబితాలో చేర్చే ప్రక్రియ కూడా నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని నల్లా పవన్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైన ప్రతిసారీ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడం, గెలిచినప్పుడు మాత్రం ప్రజాస్వామ్యం గెలిచిందని చెప్పడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిర్వహిస్తోందని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి భారీ పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను నల్లా పవన్ కుమార్ వివరించారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, వాటి ద్వారా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు రూ.22 వేల కోట్ల పెట్టుబడులతో దాదాపు 20 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మదనపల్లె కేంద్రంగా హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అక్టోబర్ 2న శంకుస్థాపన జరగనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన పంటల సాగు, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ తదితర రంగాలకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉందన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు అక్టోబర్ 2న మదనపల్లెలో శంకుస్థాపన చేయనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. గ్రామీణ మౌలిక వసతులకు రూ.11,085 కోట్లు
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని నల్లా పవన్ కుమార్ ప్రస్తావించారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, బస్ షెల్టర్లు, పంచాయతీ భవనాలు తదితర మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం కింద రూ.11,085 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులకు మెరుగైన మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని నల్లా పవన్ కుమార్ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు,జిల్లా బిజెపి కార్యాలయ కార్యదర్శి డివిఎస్ రాజు,యనమదల వెంకట రమణ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి: విహెచ్‌పీ

**అన్ని హిందూ సంస్థలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం**

**అక్రమ ఆక్రమణలపై సమగ్ర సర్వే.. మాస్టర్ ప్లాన్ బహిర్గతం చేయాలి**

**విజయవాడ, సెప్టెంబర్ 30: (మీ వార్త ప్రతినిధి)**
ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, శాశ్వత ప్రాతిపదికన నిర్వహించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పించనున్నారు. వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి పంపించి, రాష్ట్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కలెక్టర్‌ను కోరనున్నారు. ప్రకాశం బ్యారేజీ--అర్జునవీధి--ఇంద్రకీలాద్రి ఆలయానికి దారితీసే ప్రధాన మార్గాలు, సంప్రదాయ ప్రవేశ మార్గాల్లో ఉన్నట్లు వస్తున్న అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించి, చట్టవిరుద్ధమైనవి నిర్ధారణ అయితే వాటిని తొలగించి ఆలయ మార్గాలను పునరుద్ధరించాలని విహెచ్‌పీ కోరనుంది. దసరా ఉత్సవాలకు గతంలో ఉన్న రాష్ట్ర పండుగ హోదాను స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా పునరుద్ధరించి, ప్రతి సంవత్సరం శాశ్వత విధానంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేయనుంది. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఉత్సవాలకు పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల మధ్య శాశ్వత సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరనుంది.

**హిందూ పండుగలకు సమానమైన ప్రభుత్వ విధానం**
పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే పండుగల విషయంలో ప్రభుత్వం సమానమైన, పారదర్శకమైన పరిపాలనా ప్రమాణాలను అమలు చేయాలని విహెచ్‌పీ కోరనుంది. పోలీసు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య, అగ్నిమాపక సేవలు వంటి సాధారణ ప్రజా సేవలను ప్రజల అవసరాలకు అనుగుణంగా అందించాలని విజ్ఞప్తి చేయనుంది.దసరా ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ శాఖలు అందించే సాధారణ ప్రజా సేవల ఖర్చులను ఆలయ హుండీ నిధుల నుంచి కాకుండా సంబంధిత ప్రభుత్వ శాఖల బడ్జెట్ నుంచే భరించాలని కోరనుంది. ఆలయ ఆదాయాన్ని ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, ధార్మిక కార్యక్రమాలు, ఆలయ సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యంగా వినియోగించాలని విజ్ఞప్తి చేయనుంది.



**కామన్ గుడ్ ఫండ్‌పై పారదర్శకత**
కామన్ గుడ్ ఫండ్ సేకరణ, కేటాయింపు, వినియోగంపై పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని విహెచ్‌పీ కోరనుంది. ప్రతి సంవత్సరం నిధుల సేకరణ, కేటాయింపు, ఖర్చుల వివరాలతో శ్వేతపత్రం లేదా వార్షిక ప్రజా నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేయనుంది.

**ఘాట్ రోడ్ భద్రత, మాస్టర్ ప్లాన్‌పై చర్యలు**
దసరాకు ముందు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్, కొండ వాలు ప్రాంతాలు, రిటైనింగ్ నిర్మాణాలు, ప్రమాదకర రాతి ప్రాంతాలపై సాంకేతిక భద్రతా తనిఖీలు నిర్వహించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరనుంది. అలాగే ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ప్రజల ముందుంచి, భూసేకరణ, రహదారులు, పార్కింగ్, క్యూ వ్యవస్థ, పారిశుద్ధ్యం, అత్యవసర సేవలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ప్రాజెక్టు వ్యయం, అమలు గడువులను స్పష్టంగా వెల్లడించాలని విజ్ఞప్తి చేయనుంది.

ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదా, ఆలయ మార్గాల పరిరక్షణ, అక్రమ ఆక్రమణలపై చర్యలు, భక్తుల భద్రత, ప్రభుత్వ ప్రజా సేవలకు తగిన బడ్జెట్, కామన్ గుడ్ ఫండ్ పారదర్శకత, ఘాట్ రోడ్ భద్రత, మాస్టర్ ప్లాన్ బహిర్గతం, శాశ్వత అభివృద్ధి ప్రణాళిక వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విహెచ్‌పీ కోరనుంది.
విహెచ్‌పీ కృష్ణా జిల్లా

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యం

**మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ**

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)**
పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యమని మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ అన్నారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా - 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కమిషనర్ ఎం. యేసుబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో ఏరియా ఆసుపత్రి వైద్యులచే పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యమని, వారి సంక్షేమం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ తెలిపారు. పని సమయంలో భద్రతా చర్యలు, గ్లౌజులు, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు,




శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 589 మంది రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు 141.250 మెట్రిక్ టన్నులు సరఫరా

**త్రిసభ్య కమిటీ చైర్మన్ సూదిన గంగాధరరావు**

కోరుకొండ సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా
589 మంది రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 141.250 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందని సొసైటీ అధ్యక్షులు సూదిని గంగాధరరావు పేర్కొన్నారు.దోసకాయలల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) మహాజన సభను బుధవారం నిర్వహించారు. సంఘ చైర్మన్ సూదిన గంగాధర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యకార్య నిర్వహణాధికారికొయిడాలశివఅప్పలరాజు సంఘం ఆర్థిక పరిస్థితి, రుణాలు, ఎరువుల వ్యాపారానికి సంబంధించిన వివరాలను రైతులకు వివరించారు.సంఘంలో మొత్తం 543 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. 29-09-2026 నాటికి సభ్యుల షేర్ క్యాపిటల్ రూ.29,71,652గా ఉందన్నారు. సభ్యుల రుణాల కింద క్రాప్ లోన్స్ రూ.1,31,70,961, ఎస్‌టీఓ లోన్స్ రూ.4,05,04,650, ఎల్‌టీ లోన్స్ రూ.23,79,331, రైతు నేస్తం రుణాలు రూ.4,93,80,933గా ఉన్నాయని వివరించారు. మొత్తం రుణ బకాయిలు రూ.12,67,77,865గా ఉన్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక



సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సభ్యులకు కొత్తగా రూ.28,11,000 మేర రైతు నేస్తంరుణాలుఅందించినట్లు వెల్లడించారు.అలాగే ఈ ఏడాది సంఘం ద్వారా ఎరువుల వ్యాపారాన్ని నిర్వహిస్తూ యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 141.250 మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు. మొత్తం 589 మంది రైతులకు యూరియా అందించినట్లు పేర్కొన్నారు.సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువుల సరఫరా తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మన్ సూదిన గంగాధర్, ముఖ్యకార్యనిర్వహణాధికారికొయిడాలశివఅప్పలరాజు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము, డైరెక్టర్లు కర్రి రాజుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ పదవి విరమణ సన్మాన సభ .

**దంపతులను సన్మానించిన ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు.**



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)**
ఉపాధ్యాయుడిగా 36 సంవత్సరాలు విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకురావడానికి విద్యాబుద్ధులు నేర్పి పదవి విరమణ చేస్తున్న కొర్స నవీన్ కుమార్ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆకాంక్షించారు. బుధవారం జీలుగుమిల్లిలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నవీన్ కుమార్ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై నవీన్ కుమార్ పోచమ్మ దంపతులకు సాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొని నవీన్ కుమార్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ రంగంలో ఎంతో నిబద్ధతతో విద్యను అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. ప్రతి విద్యార్థి తన సొంత బిడ్డ అనుకుని విద్య నేర్పారని పలువురు ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని వచ్చిన వారంతా ఆశీస్సులు అందించారు. ప్రత్యేకంగా మీడియా సోదరులంతా నవీన్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుంక వల్లి సాయి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సత్సంగం, భజన కార్యక్రమం

**విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా సహకారంతో నిర్వహణ**



**సర్కిల్లపేట, సెప్టెంబర్ 30: (మీ వార్త ప్రతినిధి)** సర్కిల్లపేటలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో సెప్టెంబర్ 30వ తేదీ సాయంత్రం సత్సంగం, భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29 మంది మహిళలు పాల్గొని భజనలు, సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష యుగళ గీత పారాయణం పుస్తకాలను మహిళలకు పంపిణీ చేశారు. భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలను డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ అందజేశారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా ఎంపికైన లక్ష్మి అనే మహిళకు ఆ నూతన వస్త్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, కూనపురెడ్డి శ్రీనివాసరావు, వై.ఆర్. పాండురంగారావు, ఆలయ పూజారి శేషు తదితరులు పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని సత్సంగం, భజనలను విజయవంతం చేశారు. కావాలంటే దీనిని విహెచ్‌పీ అధికారిక ప్రెస్‌నోట్ శైలిలో మరింత ప్రభావవంతమైన హెడ్డింగ్‌తో కూడా మార్చవచ్చు.

# దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలి





**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** విద్యార్థులు, యువత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, వికసిత్ భారత్ సాధనలో భాగస్వాములు కావాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ ఉత్సవాల్లో భాగంగా తాడేపల్లిగూడెం తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం మండల స్థాయి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సూర్యకుమారి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, దేశ ప్రధానిగా 12 సంవత్సరాలు విశేష సేవలు అందిస్తున్న నరేంద్ర మోదీ పాలన సేవా ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ 25 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం దేశ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంతో పాటు స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను నిర్ణయించుకుని వాటి కోసం కృషి చేయడంతో పాటు ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ అభ్యున్నతి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పడాల కావ్యరెడ్డి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సూర్యకుమారి, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్ కుమార్, నవీన్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు సీహెచ్.వీ. రవి తదితరులు పోటీల నిర్వహణలో పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ అభ్యర్థిగా గంధం పల్లంరాజు: జిల్లా టీడీపీ తీర్మానం

**అమలాపురం మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 30**
అమలాపురంలో బుధవారం నిర్వహించిన సెప్టెంబర్ నెల క్యాలెండర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజును రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ (జెడ్పీ) చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేయాలని జిల్లా టీడీపీ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ?జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు స్వగృహంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ అభ్యర్థిగా పల్లంరాజు పేరును ఆమోదిస్తూ చేసిన తీర్మానం సమావేశంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు, నాయకత్వ పటిమను గుర్తించి అధిష్టానం ఆయనను అభ్యర్థిగా ప్రకటించాలని జిల్లా నాయకత్వం కోరింది.?ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ తీర్మానంతో పాటు మరికొన్ని ముఖ్యమైన నిర్ణయాలను ఏకగ్రీవంగా



ఆమోదించారు:
గన్నవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌ను నియమించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ? రాబోయే పురపాలక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరూ విజయం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు.
? పెన్షన్ నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను మంజూరు చేయాలని కోరారు.
?45 రోజుల పాటు నిర్వహించిన 'డోర్ టు డోర్' (ఐ2ఐ) కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయం చేసిన నాయకులకు, కార్యకర్తలకు జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. ?ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సంసిద్ధం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

# పోలవరం భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి





పోలవరం మీ వార్త సెప్టెంబర్ 30 పోలవరం భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని ప్రమాదవశాస్తూ అంగవైకల్యానికి గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని బిల్లింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు లో కొత్త కార్మికులు నమోదు పాతవారి రెవెన్యూ ఆన్లైన్తో పాటు ఆఫ్ లైన్ లేబర్ అధికారులు తమ ఆఫీసులో చేసేలాగా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 30వ తేదీలో రాష్ట్ర వ్యాప్ రాష్ట్రంలోని లేబర్ అధికారులకి వినతి పత్రాలు ఇవ్వాలని అక్టోబర్ 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించాలని ఏపీ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది అందులో భాగంగా ఈ రోజున పోలవరంలో లేబర్ ఆఫీస్ వద్ద భవన నిర్మాణ కార్మికులు పై సమస్యలపై వినత పత్రాన్ని ఇవ్వడానికి వెళ్లగా లేబర్ ఆఫీస్ తాళాలు వేసి ఉన్నవి ఆఫీసర్ సెలవు మూడు నెలలు పెట్టారని ఇంచార్జ్ ఆఫీసర్ ఎవరు లేరని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పై డిమాండ్లు వినతి పత్రాన్ని లేబర్ ఆఫీస్ గోడపై అంటించి బయట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికులు కష్టార్జితం సెస్ డబ్బులు దేశంలో వివిధ రాష్ట్రాల్లో 77 వేల కోట్లు ములుగుతున్నాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మనుష్క మాండవీయ ముంబైలో జరిగిన బీ ఓసి డబ్ల్యూ జాతీయ సదస్సులో ప్రకటించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో 4500 కోట్ల రూపాయలు బిల్డింగ్ వర్కర్స్ వేల్ఫారు బోర్డులో నిధులు ములుగుతున్నాయని వేల్పర బోర్డు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటికీ కేవలం 15 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని భావన నిర్మాణ లు జరిగే క్రమంలో ఈ కాలంలో అనేక ప్రమాదాల్లో వందలాది మంది కార్మికులు చనిపోయారు అనేకమందికి కాళ్లు చేతులు తెగిపోయి కొద్దిమంది ప్రమాదంలో తీవ్రమైన గాయాల పాలై జీవితమంతా మంచానికే పరిమితమై ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం వీరు ఎవరికీ ఒక రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించలేదు పక్క రాష్ట్రాల్లో కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదంలో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఆదుకోవటానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో గతంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చేవారు ఈ కాలంలో దాన్ని కూడా ఆపేశారు .ఎన్నికల ముందు తమ పార్టీ అధికారంలోకి వస్తే భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇస్తామని వాగ్దానం చేసి తీరా అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని పథకాల మాత్రమే మొక్కుబడిగా అమలు చేస్తున్నారు. అర కొర అమలు జరిగే పథకాలు కూడా లేబర్ ఆఫీస్ నేరుగా తీసుకోవడం లేదు ఆన్లైన్ నమోదు చేసుకోమని చెప్తున్నారు తమ సమస్యలు చెప్పుకుందామని పోలవరంలో లేబర్ ఆఫీసుకు వెళితే పాత ఆఫీస్ నుంచి కొత్త ఆఫీస్ కి మార్చారు రెండు నెలలు అయ్యింది మళ్లీ తిరిగి పాత ఆఫీస్ కి మార్చారని ఈరోజు వెళ్లిన భవన నిర్మాణ కార్మికులకు తెలిసినది. పోలవరం నియోజవర్గం పోలవరం మండల హెడ్ క్వార్టర్ లో పేరుకి లేబర్ ఆఫీసు కానీ ఆఫీసర్లు ఉండరు ఆఫీసు తెరవరు ఆఫీసులో ఉండరు ఇంచార్జ్ లు వస్తున్నారు అక్కడ సరైన పని కార్మికులకు అంతట లేదు కార్మిక పనులు ఆటంకంపరుస్తూ నిర్మాణ కార్మికులకు న్యాయం జరగట్లేదని వెంటనే పై అధికారులు కలగజేసుకొని కొయ్యలు కూడా మండలంలో గాని డివిజన్ స్థాయి జంగారెడ్డిగూడెంలో గాని లేబర్ ఆఫీస్ పెట్టాలని నియోజకవర్గానికి హెడ్ కోటరు అక్కడ ఉండటం వల్ల కార్మికులకి అసౌకర్యంగా ఉంది నియోజవర్గంలో నరసాపురం ,జీలుగుమిల్లి ,బుట్టాయిగూడెం ,పోలవరం కొయ్యలగూడెం, కుక్కునూరు ఏర్పాటు మండలాల నిర్మాణ కార్మికులకి లేబర్ ఆఫీసు అందరికీ అనుకూలంగా ఉండే జంగారెడ్డిగూడెం గాని కొయ్యలగూడెం గాని పెట్టవలసిందిగా లేబర్ డిపార్ట్మెంట్ పై అధికారులకు ఈ ప్రకటన ద్వారాతెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తోట వెంకన్న, లింగోజ్ భాస్కరరావు, హేమల బ్రహ్మం ,సత్యనారాయణ ,లింగోజ్ అశోక్, బోగిశెట్టి రాఘవ, కుమ్మరాగడ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సముద్రాల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. దీనిని వార్త గా రాయండి హెడ్లైన్ పెట్టండి

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్: కె వెట్రిసెల్వి

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి )**
ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించి ప్రయాణీకులకు అందుతున్న త్రాగునీరు, టాయిలెట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు తనిఖీ చేశారు. అనంతరం ప్రయాణీకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకులతో ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన, మర్యాదగా మాట్లాడుతున్నారా లేదా, బస్సుల సమాచారం సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెంలలో ప్రధానమైన బస్టాండ్ లు ఉన్నాయని, ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానం ద్వారా తెలుసుకుంటున్నదన్నారు. ఆ ప్రజాభిప్రాయంలో జంగారెడ్డిగూడెం బస్టాండ్ లో టాయిలెట్లపై ప్రయాణీకులు అసంతృప్తి వ్యక్తం చేసారని, వాటిని పరిశీలించేందుకు, ప్రయాణీకుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ



చేశానన్నారు. బస్టాండ్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లు శుభ్రం చేయాలన్నారు. ప్రయాణీకులతో ఆర్టీసీ సిబ్బంది మర్యాదగా మాట్లాడుతూ సేవలందించాలన్నారు. గృహ హింస, పోక్సో, మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణ, నిర్మూలనపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటుచేయటమైనది, సదరు నంబర్లను ప్రతీ బస్టాండ్, బస్సులో ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా రెడ్డి గణపవరం నకు బస్సు సర్వీసులు తక్కువగా ఉన్నాయని, సర్వీసులు ఏర్పాటుచేయాలని ప్రజలు కలెక్టర్ ని కోరారు. స్త్రీ శక్తి పథకానికి మహిళల నుండి మంచి స్పందన వచ్చిందని, దీని కారణంగా బస్సులలో రద్దీ పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులను మంజూరు చేసేలోగా, ప్రస్తుతం ఉన్న బస్సులనుండి కొత్త సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంక్వయిరీ కౌంటర్, త్రాగునీటి సౌకర్యం, రిజర్వేషన్ కౌంటర్, కార్గో, పార్సిల్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సిసి కెమెరాలు గురించి ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్గో, పార్సెల్ కేంద్రం శిధిలావస్థలో ఉండడంతో వాటి వివరాలను ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్ ను ప్రశ్నించగా, కొత్త భవనం నిర్మాణానికి 14 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి పారిశుద్యం సక్రమంగా ఉండాలన్నారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రమణ, ఆర్టీసీ ప్రాంతీయ అధికారి షబ్నమ్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కె. వరలక్ష్మి, తహసీల్దార్ స్లీవ్ జోజి, ప్రభృతులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ లను పరిశీలించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు

జంగారెడ్డిగూడెం,సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి ):రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్ లను డీఎస్పీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రభుత్వం అదే హైస్కూల్లో 35 కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఈ నిఘా నేత్రాలు ఎన్నికలకు బాగా ఉపయోగపడతాయని పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బూత్ ల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట లక్కవరం ఎస్సై జబ్బీర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# బ్రేకింగ్ / స్క్రోలింగ్ న్యూస్



ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం.లి సమావేశానికి హాజరైన లిఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్.లి. సమావేశంలో పాల్గొన్న లిజిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), లిలిదెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు.రాబోయే లిస్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతతో ముందుకు సాగాలనిలి నేతలు సూచించారు. కూటమి పార్టీలన్నీ కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలనిలి నేతలు పిలుపునిచ్చారు.

# బ్రేకింగ్ / స్క్రోలింగ్ న్యూస్



ఏలూరు ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ -- పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం.లి
ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ను కలిసిన జంగారెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు, రైతులు. అమరావతి--ఖరగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో తమ భూములు, ఇళ్లు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలనిలి ఎంపికి విజ్ఞప్తి చేసిన రైతులు, ప్రజలు. భూసేకరణ అంశంపై లినేషనల్ హైవే అధికారులతో, సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాననిలి హామీ ఇచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి లిన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాననిలి ఎంపీ భరోసా.

# సమాజ నిర్మాణమే ప్రధాని మోదీ లక్ష్యం

**పేర్కిపాలెంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సత్కరించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం ; సెప్టెంబర్ 30 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సేవకే అంకితమయ్యారని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు అన్నారు. ప్రజా సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా వీరవాసరం మండలం పెర్కిపాలెంలో పేర్కిపాలెంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సత్కరించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు విశేష సేవలందిస్తున్న టీచర్లు, ఆయాల సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆధ్యాత్మిక అనుభూతి

**మెంటేవారి తోటలో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**




**భీమవరం ; సెప్టెంబర్ 30 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**
గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఎంతో గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మెంటేవారి తోటలోని వండర్ కిడ్స్ స్కూల్ దగ్గర వరసిద్ధి వినాయక చవితి 24వ వార్షిక మహోత్సవంలో భాగంగా బుధవారం మెంటేవారి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా మహా నివేదనకు హారతులు అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. విఘ్నాలను తొలగించి, సన్మార్గాన్ని చూపే గణనాథుడి అనుగ్రహం ప్రతిఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్ధసారధి మాట్లాడుతూ గణపతి జ్ఞానం, వివేకం, విజయానికి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభించడం మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమన్నారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు కీలకం: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం సెప్టెంబర్ 30(మీ వార్త విలేఖరి )** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడుమూడి గ్రామంలో ఉడుముడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ మహాజన సభ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎంతో కీలకమైనవని అన్నారు. రైతులకు అవసరమైన సమయంలో రుణ సదుపాయాలు అందించడంతో పాటు, వ్యవసాయ పెట్టుబడులకు ఆర్థిక సహకారం అందించడం ద్వారా సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన సంఘం చైర్మన్, సభ్యులు, సిబ్బంది, అలాగే హాజరైన రైతులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులు సంఘం ద్వారా పొందుతున్న రుణాలను వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులో సకాలంలో రుణాలను తిరిగి చెల్లించాలని సూచించారు. రుణాలను సక్రమంగా చెల్లించడం ద్వారా సంఘం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని, తద్వారా భవిష్యత్తులో మరింత మంది రైతులకు రుణ సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతు అభివృద్ధి జరిగితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అందుబాటులో ఉన్న సహకార వ్యవస్థలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు అవసరమైన బ్యాంకింగ్, రుణ సదుపాయాలు సులభంగా అందేలా సహకార సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రైతులకు బ్యాంకు పాస్‌బుక్కులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వి బి జి ఆర్ ఏ ఎమ్ జి నిధులతో చేపట్టిన పల్లె పండుగ--3.0 కార్యక్రమం



**గూడూరు సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గూడూరు మండలం తారకటూరు గ్రామంలో రూ.50 లక్షలు, తారకటూరు పాలెం గ్రామంలో రూ.30 లక్షలు --- పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా
వి బి జి ఆర్ ఏ ఎమ్ జి
నిధులతో మొత్తం రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు బీటీ రోడ్లకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారి నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్నికల సమయంలో తారకటూరు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రహదారుల నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. పెడన నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సురేష్, టిడిపి, జనసేన మండల,అధ్యక్షులు గోపి నాగబాబు, దాసరి ఉమా సాయిరాం, తోట వేణు, అన్నం హరి రామకృష్ణ, శయన సోమయ్య,ఎన్ ఏ బేగ్, కూటమి నాయకులు కాట్రగడ్డ సత్యనారాయణ, రత్నబాబు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కాట్రగడ్డ కృష్ణ, రాంబాబు, అయ్యప్ప, గళ్ళ ఆంజనేయులు, కేశవ, మాజీ సర్పంచ్ చిన్నం వెంకట రమణమ్మ, మురాల ధనుష్,పోతన రామోజీ, యర ప్రసాద్, ఎర్ర పోతు శివయ్య,శీలం సునీల్, బత్తిన వీరబాబు, ఎర్ర పోతు శివయ్య, కటకం నాగమల్లేశ్వరరావు, పూల నాగరాజు, పాలగాని మహేష్, సమ్మెట శేఖర్, బేతాళ స్వామి, గంజాల కృష్ణమోహన్, కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు,

# నేడు పుల్లలచెరువు మంలానికి ఎరిక్షన్ బాబు రాక

**పింఛన్ల పంపిణీతో పాటు రూ.4.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**పుల్లలచెరువు, సెప్టెంబర్ 30 ( మీ వార్త )** యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం పుల్లలచెరువు మండలంలో పర్యటించనున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ పొట్ల గోవిందు తెలిపారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ఐటీ వరం పంచాయతీ పరిధిలోని గండిబావి గూడెంలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు పాల్గొని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు అందజేయనున్నారు. అనంతరం 9.30 గంటలకు గండిబావి గూడెంలో పల్లె పండుగ--3.0లో భాగంగా రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. 10 గంటలకు సిద్ధెనపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. 10.30 గంటలకు ఐటీ వరం పంచాయతీ పరిధిలోని రెంటపల్లి గ్రామంలో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న నూతన తారు రోడ్డుకు, 11.30 గంటలకు గంగవరం పంచాయతీలో రూ.2 కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డుకు శంకుస్థాపనలు చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కొమ్మరోలు పంచాయతీ పరిధిలోని కుందంపల్లి గ్రామంలో రూ.1 కోటి నిధులతో నిర్మించనున్న నూతన తారు రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ.4.80 కోట్ల విలువైన రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు పొట్ల గోవిందు తెలిపారు. కార్యక్రమాల్లో మండల టీడీపీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 19వ వార్డులో అంగన్వాడీ సేవలు సంతృప్తికరం

**మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి**



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి)** పట్టణంలోని 19వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 19వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ ఉత్సవ్ నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి (ఐఏఎస్), హాజరై తల్లులతో మాట్లాడి పోషకాహారం నాణ్యత గురించి ఆరా తీశారు. పీడీ డి. శ్రీలక్ష్మి, సీడీపీఓ టి.ఎల్. సరస్వతి 6 రకాల అంగన్వాడీ సేవలు, పిఎంఎంవివై, మిషన్ వాత్సల్య, చిన్నారుల ఆధార్ కార్డు సీడింగ్ ఆవశ్యకత, నవచేతన స్క్రీనింగ్ ద్వారా పిల్లలలో ఎదుగుదల లోపాలను ముందే గుర్తించడం పై అవగాహన కల్పించారు. జనసేన అధికార ప్రతినిధి సజ్జా సుబ్బు నేతృత్వంలో కూటమి నాయకులు కేంద్రాన్ని పరిశీలించి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు రోజు అందిస్తున్న పోషకాహారం, తాజా వేడి భోజనం, మెనూ, హాజరు శాతం వివరాలను అడిగి తెలుసుకుని వాటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. నలుగురు తల్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలి బోజంకి శ్రీను, ఐసిడిఎస్ సూపర్వైజర్లు దుర్గాభవాని, విశాలాక్షి, సుజాత, కార్యకర్తలు త్రివేణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజుకు అస్వస్థత



**భీమవరం ; సెప్టెంబర్ 30 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** సీనియర్ కాంగ్రెస్ అగ్రనేత మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ గత కాలపు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ కనుమూరి బాపిరాజు కళ్ళు తిరిగి సొమ్మసిల్లిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. సర్ ప్రక్రియను ఓటర్ల జాబితా సవరణను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సర్ పక్రియను రద్దు చేయాలని సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని భీమవరంలో జరిగిన ప్రదర్శన లో బాపిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మీడియా ప్రతినిధులతో వరుసగా మాట్లాడిన సందర్భంలో ఎక్కువ సమయం ఎండలో ఉండవలసి వచ్చింది. ఎండ తీవ్రంగా ఉండడంతో ఆయనకు కళ్ళు తిరిగాయి ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్ తదితరులు ఆయనను కారులోకి తీసుకువెళ్లి కూర్చోబెట్టారు. తాగు నీరు తాగిన తర్వాత కొంత సమయం సేద తీరిన తర్వాత ఆయన కోలుకున్నారు.

# ముక్కొల్లు పి ఏ సి ఎస్ సొసైటీ సర్వసభ్య సమావేశం



**గూడూరు సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గం గూడూరు మండల పరిధిలోని ముక్కొల్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సేవలను రైతులు సద్వినియోగించుకోవాలని చైర్ పర్సన్ సమ్మెట రాఘవ ప్రసాద్ కోరారు. ముక్కొల్లు ప్రాథమిక వ్యవసాయ పరిమిత సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం సొసైటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెట రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 585 మందికి ఋణాలు ఇచ్చామని వెల్లడించారు 370 మందికి స్వల్పకాలిక ఋణాలు 2.66 కోట్ల వరకు మంజూరు చేయటం జరిగింది దీర్ఘకాలిక ఋణాలు 12.94 కోట్ల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు తాము బాధ్యతలు స్వీకరించాక సొసైటీ టర్న్ ఓవర్ 16 కోట్లకు దాటిందన్నారు కార్యక్రమంలో పర్సనల్ ముక్కు సుబ్రహ్మణ్యేశ్వర రావు శాఖల మహంకాళి రావు మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ సమ్మెట వీర వెంకట సత్యనారాయణ స్వామి సమ్మెట తులసి రావు మరియు సంఘ సభ్యులు సొసైటీ సీఈఓ కోలపల్లి భూషయ్య పాల్గొన్నారు.

# క్యాంటీన్ బాజీ కుటుంబానికి న్యాయవాదులు ఆర్థిక సహాయం




**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి ):** ఇటీవల ఆకస్మికంగా మరణించిన క్యాంటీన్ బాజీ కుటుంబానికి న్యాయవాదులు మరియు కోర్టు క్లర్క్‌లు తమ ఉదారతను చాటుకున్నారు. బాజీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి బాసటగా నిలిచేందుకు న్యాయవాదులు మరియు క్లర్క్స్ నుండి విరాళాలు సేకరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సీనియర్ న్యాయవాదులు అందరూ కలిసి బాజీ నివాసానికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సేకరించిన విరాళాల నగదును బాజీ సతిమణి పద్మ కు అందజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బార్ అసోసియేషన్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు కోర్టు క్లర్క్‌లు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**



**నరసాపురం : సెప్టెంబర్ 30 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నరసాపురం మండల ప్రజా పరిషత్ (ఫ్రీ్రా) కార్యాలయంలో, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం కింద ఎంపికైన 172 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ స్వయంగా గృహ నిర్మాణ అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మంగళగుంటపాలెంలో ఇచ్చిన 80 ఎకరాల లోతట్టు ప్రాంతాన్ని మట్టితో మెరక చేసి, లబ్ధిదారులకు స్వయంగా స్థలాలు చూపించి ఇళ్లు కట్టించే బాధ్యతను తాము తీసుకుంటామని భరోసా కల్పించారు. అలాగే, పట్టణ ప్రాంతాల్లో గత ప్రభుత్వం కేవలం 1.5 సెంట్ల స్థలం మాత్రమే ఇస్తే.. మా కూటమి ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 2 సెంట్ల చొప్పున స్థలాన్ని మంజూరు చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన-కూటమి నాయకులు, సంబంధిత అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నరసింహదేవర సేవలు చిరస్మరణీయం



స్వర్గీయ మాజీ ఎమ్మెల్సీ నరసింహాదేవర 72వ వర్ధంతి

**ఆలమూరు, సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి )** స్వర్గీయ మాజీ ఎమ్మెల్సీ నరసింహదేవర సత్యనారాయణ రైతుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వ్యక్తులు అన్నారు. మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్సీగా పనిచేసిన నరసింహదేవర 72వ వర్ధంతి ఆలమూరు సహకార సంఘం ఆవరణలో బుధవారం అధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైతులకు అన్ని రకాలుగా ఉపకరించే విధంగా దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రైతుల కోసం సహకార రూరల్ బ్యాంకును ఆలమూరులో స్థాపించిన ఘనత నరసింహదేవరకు దక్కుతుందని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. నరసింహదేవర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, సహకార సంఘం సీఈవో బొబ్బా సుబ్రహ్మణ్యం, సిబ్బంది సింగ్ బాబు, రాజా, కూటమి నాయకులు రామానుజనుల సూర్య ప్రకాష్, గుడాల శ్రీను, ఈదల నల్ల బాబు, కేత రాంబాబు, చల్లా బాబి, బైరిశెట్టి రాంబాబు, రామానుజునుల శేషగిరిరావు, ఈదల రాంబాబు, గుత్తుల కిరణ్, రావాడ సత్తిబాబు, సాలి సత్యనారాయణ, చల్లాఏడుకొండలు, తదితరులు నివాళులర్పించారు.

## మార్కాపురం జిల్లా డీఆర్వోగా “ఎం.శ్రీదేవి” బాధ్యతల స్వీకరణ



**మార్కాపురం : అక్టోబర్ 1 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** మార్కాపురం జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్వో) “ఎం.శ్రీదేవి” బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా డీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై మార్కాపురం జిల్లాకు వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది, పలువురు తహసిల్దారులు డీఆర్వో “ఎం.శ్రీదేవి” ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆమెకు సహకరిస్తామని అధికారులు తెలిపారు. అనంతరం నూతన డీఆర్వో “ఎం.శ్రీదేవి” జిల్లా కలెక్టర్ “ఎం.విజయ సునీత” ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై ఇరువురు అధికారుల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. జిల్లాలో భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ వ్యవహారాలు, ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో రెవెన్యూ యంత్రాంగం పాత్ర తదితర అంశాలపై నూతన డీఆర్వో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా పరిపాలనలో డీఆర్వో పదవికి కీలక ప్రాధాన్యత ఉంది. కలెక్టర్‌కు రెవెన్యూ పరిపాలనలో సహకరించడంతో పాటు వివిధ రెవెన్యూ అంశాల పర్యవేక్షణ, అధికారుల సమన్వయం, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియలో డీఆర్వో కీలకంగా వ్యవహరిస్తారు. ఈ నేపథ్యంలో “ఎం.శ్రీదేవి” బాధ్యతల స్వీకరణతో మార్కాపురం జిల్లా రెవెన్యూ యంత్రాంగంలో కొత్త అధికారిక అధ్యాయం ప్రారంభమైనట్లయింది.

## దసరా ఉత్సవ కమిటీల సమావేశం



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్, 30** అమలాపురం: దసరా ఉత్సవాలకు సంబంధించి ఊరేగింపుల నిర్వహణపై అమలాపురం పట్టణంలోని ఏడు ఉత్సవ కమిటీల ప్రతినిధులు ఈరోజు అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సమావేశమయ్యారు. దసరా ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీల పెద్దలు మాట్లాడుతూ విజయదశమి అక్టోబర్ 20వ తేదీ మంగళవారం వస్తున్నందున, దసరా ఊరేగింపులను అక్టోబర్ 21వ తేదీ బుధవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఊరేగింపులు ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో తిక్కిరెడ్డి నేతాజీ, చిక్కాల రాంబాబు, ఆశెట్టి ఆదిబాబు, అబ్బిరెడ్డి మూర్తి, బండారు రామ్మోహనరావు, దూడల ఫణి, కోన స్వామి, రావణం చిట్టిబాబు, గుర్రాల కన్నా, మామిడిపల్లి రాంబాబు, గండు కృష్ణ, కట్టా రమణ, కూడుపూడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ జ్వరాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

హెల్త్ సిబ్బంది



**మచిలీపట్నం సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ప్రతి ఇంటి పరిసరాల్లో వారానికి కనీసం ఒకసారి తనిఖీ చేసి, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను వెంటనే ఖాళీ చేయండి. కూలర్లు, టైర్లు, పాత డబ్బాలు, కొబ్బరి చిప్పలు తదితరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడండి. ఇల్లు, వీధులు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచండి. తాగునీటిని మూతపెట్టి సురక్షితంగా ఉంచండి. దోమతెరలు, దోమల నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించండి. జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి. ప్రతి కుటుంబం -- ప్రతి వారం “డ్రై డే” పాటిద్దాం. నీరు నిల్వ ఉండకుండా చూద్దాం -- దోమల పెరుగుదలను అరికడదాం -- సీజనల్ జ్వరాలను నివారిద్దాం. మన పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత.

## కొంకేపూడిలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**పెడన, సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** పెడన మండలం కొంకేపూడి గ్రామంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల మోత, యువత ఉత్సాహం, విచిత్ర వేషధారణలు, భక్తుల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు.

## ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నూతన కమిటీ.



**పుల్లలచెరువు, సెప్టెంబర్ 30( మీ వార్త)** మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం కేంద్రం నందు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ సురేష్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సభ్యత్వముల గురించి హ్యూమన్ రైట్స్ పనితీరు గురించి విఫలంగా వివరించారు ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సొరకాయల జాన్ మోజేష్ ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా చేదురి కన్నాను . ఉపాధ్యక్షులుగా జాన్ సుందర్ ను మండల అధ్యక్షుడిగా వెంకట నాసరయ్యను నియమించారు వీరికి విధివిధానాలను తెలియజేస్తూ అనేకమందిని ఇందులో భాగస్వాములు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ మహిళా వింగ్ అధ్యక్షురాలు మేము మేరీకుమారి మరియు సభ్యులు దేవుని సేవకులు పాల్గొన్నారు.

## వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

పొలాల్లో నీటిని తొలగించి, మందులు పిచికారీ చేయాలి

సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.కె.వి.చౌదరి



**ఆలమూరు, సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి )** తుఫాను వర్షాల నేపథ్యంలో ఆలమూరు మండల పరిధిలోని వరి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ)సిహెచ్.కె.వి.చౌదరి కోరారు. ఆయన బుధవారం మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పల్లపు ప్రాంతాల్లోని పొలాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల వరి పంటకు తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వరి పంట ఇప్పుడు పొట్ట దశలో ఉన్నందున, అధిక తేమ కారణంగా కాండం తొలిచే పురుగు, పొట్టకుళ్ళు మరియు మాగుడు తెగుళ్లు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి రైతులు ముందుగా పొలాల్లో నిలిచిన నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం పొట్టకుళ్ళు, మాగుడు తెగుళ్ల నివారణ కోసం లీటరు నీటికి 2 మి.లీ. ప్రాపికోనజోల్ కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. అలాగే కాండం తొలిచే పురుగు ఆశించకుండా జాగ్రత్తగా లీటరు నీటికి 0.3 మి.లీ. క్లోరాంత్రానిలిప్రోల్ లేదా 2 గ్రాముల కార్టప్ హైడ్రోక్లోరైడ్ చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని ఎ.డి.ఎ చౌదరి రైతులకు వివరిస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ చింతకాయల విజయ్ ను కలిసిన ఐ టీడీపీ నాయకులు మురళి మోహన్



**కుక్కునూరు, సెప్టెంబర్ 30 (మి వార్తా ప్రతినిధి)** పోలవరం నియోజకవర్గ ఐటిడిపి వైస్ ప్రెసిడెంట్ కుక్కునూరు మురళి మోహన్ ని బుధవారం విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మురళి మోహన్ ను ఎంపీ శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60 మంది ఈ సన్మానాని పొందగా పోలవరం నియోజకవర్గమైన కుక్కునూరు మండలానికి చెందిన మురళిమోహనికి ఈ సత్కారం అందడంతో పలువురు హర్షంవ్యక్తం చేస్తున్నారు. దీనికి పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పూర్తి స్థాయిలో పరిశీలన చేసిన అనంతరమే నాకు ఈసత్కారం లభించిందని అయన తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాలు నేను మండలంలో పార్టీ ఎదుగుదలకు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ఉండటమే ఈరోజు నాకు ఈ సత్కారమంటు ఆనంద భాష్పాలు వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పార్టీ కోసం, ఐటిడిపి అభివృద్ధి కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తానని మురళి స్పష్టం చేశారు

## కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గొర్రెల శ్రీధర్



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “స్వామివారి ఆశీస్సులతో ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. అందుకు కూటమి నాయకులకు మరింత శక్తియుక్తులను ఆ వెంకన్న స్వామి కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి. ప్రకృతి వైఫల్యాలు తలెత్తకుండా రాష్ట్రమంతా సుభిక్షంగా, పాడిపంటలతో, ధనధాన్యాలతో విలసిల్లాలని, ప్రజలందరూ బాగుండాలని స్వామివారిని కోరుకున్నాను” అని తెలిపారు.

## గూడూరు జడ్పీహెచ్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికైన మాగంటి సతీష్ కు సత్కారం



**గూడూరు సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** గూడూరు జడ్పీహెచ్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికైన మాగంటి సతీష్ పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ , మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సురేష్ చైర్మన్ గా ఎన్నికైన మాగంటి సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు,, తన ఎన్నికకు సహకరించిన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు, కూటమి నాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు,

## స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహావిష్కరణ చలో ఉండ్రాజవరం



**మచిలీపట్నం సెప్టెంబర్ 30(మీ వార్త ప్రతినిధి)** ఉండ్రాజవరం గ్రామంలో మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారి ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహావిష్కరణ జరుగును. ది..01:10:2026.అనగా గురువారం సాయంత్రం 3:30 ని:లకు శ్రీ వంగవీటి మోహన రంగా గారి తనయుడు శ్రీ వంగవీటి రాధాకృష్ణ బాబు ఆవిష్కరించెదరు. ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు ,కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు , ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ , ఎమ్మెల్యే. బత్తుల బలరామకృష్ణ , కాపునేత ఆకుల రామకృష్ణ . బుల్లెట్ ధర్మారావు .(రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు) తదితరులు పాల్గొనేదరు. ఈ కార్యక్రమానికి రంగా గారి అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు,కూటమి నాయకులు,వీర మహిళలు.కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.. మీ.. బుల్లెట్ ధర్మారావు.

# కార్మిల్ పురం ఎస్ ఎఫ్ ఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన

పోలవరం ఎస్ఐ పి. అప్పారావు

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 30**
ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ కిషోర్ ఆదేశాల మేరకు పోలవరం డిఎస్పీ కె.జయకృష్ణ సూచనతో పోలవరం సిఐ బి కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో పోలవరం ఎస్సై పి అప్పారావు బుధవారం కార్మిల్ పురం ఎస్ ఎఫ్ ఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహిళా భద్రత, కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ఎస్ఐ పి. అప్పారావు మాట్లాడుతూ మహిళలు, యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, లింక్‌లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను వెల్లడించవద్దన్నారు.

అలాగే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ పి. అప్పారావు సూచించారు.

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్య చికిత్స అందించడం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రమాద బాధితులకు అందుబాటులో ఉన్న రహత్ పథకం కింద అర్హత ఉన్న సందర్భాల్లో రూ,1.50 లక్షల వరకు నగదు రహిత అత్యవసర వైద్య చికిత్స గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పి. అప్పారావు విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు మరియు భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు, వేధింపులు లేదా భద్రతాపరమైన సమస్యలు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లేడీ కానిస్టేబుల్ నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పెద్దారవీడులో 'అద్రిత పిల్లింగ్ స్టేషన్' ను ప్రారంభించిన "డాక్టర్ మన్నే రవీంద్ర"

అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయ నాయకుల హాజరు
నిర్వాహకులకు డాక్టర్ రవీంద్ర అభినందనలు

**పెద్దారవీడు : అక్టోబర్ 1 (మీ వార్త జిల్లా ప్రతినిధి)**
మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 'అద్రిత పిల్లింగ్ స్టేషన్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు "కందుల నారాయణరెడ్డి" ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ "డాక్టర్ మన్నే రవీంద్ర" కార్యక్రమానికి హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా ఇటువంటి వ్యాపార, సేవా సంస్థలు ఏర్పాటవడం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**రెండు నియోజకవర్గాల నేతల సమక్షంలో..**



ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఒకే కార్యక్రమంలో రెండు నియోజకవర్గాలకు చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యాపార, సామాజిక కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరవుతూ ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా కొత్త కార్యక్రమాలకు ఊతం లభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత..**
పెద్దారవీడు వంటి మండల కేంద్రాల్లో కొత్త వ్యాపార సంస్థలు, సేవా కేంద్రాలు అందుబాటులోకి రావడం స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు దోహదపడే అంశంగా చూడవచ్చు. ప్రజలకు అవసరమైన సేవలు స్థానికంగానే లభిస్తే సమీప పట్టణాలపై ఆధారపడాల్సిన అవసరం కొంతవరకు తగ్గుతుంది. అదే సమయంలో ఇటువంటి సంస్థలు నాణ్యత, పారదర్శకత, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన అవసరం కూడా ఉంది.ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం

"సర్" పేరుతో మా ఓటును తొలగించొద్దు" అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించాలి

**మార్కాపురం : అక్టోబర్ 1 (మీ వార్త జిల్లా ప్రతినిధి)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "సర్" పేరుతో మా ఓటును తొలగించకండి" అంటూ నినాదాలు చేస్తూ ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే జాబితా నుంచి తొలగించబడిన పేర్లపై స్పష్టమైన కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయి ఉంటే వాటిని తిరిగి జాబితాలో చేర్చేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు.

ఎన్నికల సంఘం ప్రకారం "సర్" ప్రధాన ఉద్దేశం అర్హులైన పౌరులు జాబితా నుంచి తప్పిపోకుండా చూడటం, అనర్హులు జాబితాలో చేరకుండా నిర్ధారించడం. ఇందుకోసం ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకోవడానికి, అవసరమైన సందర్భాల్లో సంబంధిత పత్రాలు సమర్పించడానికి అధికారిక ఓటర్ల సేవా పోర్టల్‌లో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో మార్కాపురం ప్రాంతంలోనూ ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, జాబితాలో పేరు ఉందా లేదా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిశీలించుకునేలా అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో సూచించారు. పేరు తొలగింపునకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కోరారు.



ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైన రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్న నాయకులు.. అర్హత ఉన్న ఏ పౌరుడూ ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఓటర్ల జాబితా సవరణలో ప్రతి దశలోనూ పారదర్శకత, ప్రజలకు సమాచారం, అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు అవకాశం ఉండాలని కోరారు. ఇదిలా ఉండగా, "సర్" అంశంపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది. అఖిలపక్ష సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలు సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను కూడా డిమాండ్ చేస్తున్నాయి. ఇవి ఆయా పార్టీల రాజకీయ డిమాండ్లుగా నమోదవుతున్నాయి. మరోవైపు ఎన్నికల సంఘం "సర్" కు సంబంధించిన నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశం ద్వారా స్థానికంగా ఓటర్ల జాబితా అంశంపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తమ ఆందోళనలను వెల్లడించాయి. అర్హులైన ఓటర్ల పేరు జాబితాలో ఉండటం, తొలగింపులకు కారణాలు స్పష్టంగా తెలియజేయడం, అభ్యంతరాలకు అవకాశం కల్పించడం వంటి అంశాలపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని వారు కోరారు.

# ఆర్మీ హవల్దార్ "కిషన్" కు జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" ఘన నివాళి



**బేస్తవారిపేట : అక్టోబర్ 1 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** విధి నిర్వహణలో ఉండగా అస్సాం రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ హవల్దార్ "కువ్వారపు కిషన్" కు బుధవారం మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలంలోని స్వగ్రామమైన పందిళ్లపల్లిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సైనికుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా వీడ్కోలు పలికారు. బేస్తవారిపేట మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన కువ్వారపు కిషన్ భారత సైన్యంలో హవల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న అస్సాం రాష్ట్రంలో విధి నిర్వహణకు సంబంధించిన ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. సైనికుడి పార్థివదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగా, కుటుంబ సభ్యులు, గ్రామస్థుల సందర్శనార్థం ఉంచారు. కిషన్ పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్మీ, పోలీసు అధికారులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం సేవలందించిన సైనికుడి మృతికి వారు సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లాంఛనాల నడుమ సైనిక గౌరవాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యులను అధికారులు పరామర్శించి ఓదార్చారు. ఈ విషాద సమయంలో ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయ సహకారాలు, న్యాయం అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. దేశ సేవలో ఉన్న ఓ సైనికుడిని కోల్పోవడం కుటుంబానికే కాకుండా స్వగ్రామానికి, సమాజానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. కిషన్‌కు గ్రామస్థులు కన్నీటి వీడ్కోలు పలికారు.

# మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు





**ముమ్మిడివరం సెప్టెంబర్ 30 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయం నందు ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కోలా గంగాభవాని బాబ్జి గారికి మరియు జెడ్పీటీసీ సభ్యులకు మరియు వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులకు ప్రతేక్య ఆహ్వానితులు శ్రీ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) గారు ముమ్మిడివరం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ మరియు సభాధ్యక్షులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.యల్.యన్.దీక్షితులు వారిచే మరియు మండల స్థాయి అధికారులు మరియు మండల పరిషత్ సిబ్బంది,పంచాయతి కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది,వెలుగు సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది మెడికల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది,కూటమి నాయకులు,గౌరవ మండల పరిషత్ అధ్యక్షులు వారిని మరియు జెడ్పీటీసీ,సభ్యులకు మరియు వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించారు

# వెన్నుముక వ్యాధి చికిత్స బాధితునికి సిఎం రిలీఫ్ పండ్ ద్వారా రూ.2.02 లక్షల మంజూరు

టీడీపీ ఇంచార్జి అమూల్య కు కృతజ్ఞతలు తెలిపిన పైడిదాసు కుటుంబ సభ్యులు



**రాజోలు, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి ):**నియోజకవర్గ పరిధిలోని మలికిపురం మండలం పడమటిపాలెం గ్రామానికి చెందిన నల్లి పైడిదాసు గత కొంతకాలంగా వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వైద్యులను సంప్రదించగా, శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయాల్సి ఉంటుందని అమలాపురం కిమ్స్ ఆసుపత్రి వైద్యులు సూచించారు.పైడిదాసు కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో ఖరీదైన శస్త్రచికిత్సకు అయ్యే ఖర్చును భరించడం కుటుంబ సభ్యులకు భారంగా మారింది. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్యను ఆశ్రయించారు.దకుటుంబ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన గొల్లపల్లి అమూల్య సంబంధిత అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2,02,754 లక్షల విలువైన ఎల్ ఓ సి మంజూరు చేయించి పైడిదాసు కుమార్తె శ్రీమతి శ్రీదేవికి గొల్లపల్లి అమూల్య అందజేశారు. ఈ సందర్భంగా తన తండ్రి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్న గొల్లపల్లి అమూల్యకు శ్రీదేవి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైయస్సార్పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి---- ముద్రగడగిరి బాబు.

**రౌతులపూడి సెప్టెంబర్ 30 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరికి భయపడకుండా స్థానిక సంస్థల సమరానికి సిద్ధం కావాలని వైయస్సార్ పార్టీ కోఆర్డినేటర్ మరియు ప్రత్తిపాడు పార్టీ నాయకులు ముద్రగడ గిరిబాబు కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రౌతులపూడి మండలం ఎస్. అగ్రహారం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ ఆధ్వర్యంలో వెన్నుపోటు ప్రభుత్వం -- వెన్నుపోటు పాలనపై పోరు అనే నినాదంతో మరియు ఉద్దేశంతో మండల స్థాయి సమావేశం ఎంతో ఆసక్తికరంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి జగన్నాథం ( జమీలు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై అనేక విమర్శలు చేశారు. నా రాజకీయ ప్రస్థానం రౌతులపూడి మండలం నుండే ప్రారంభించామని ఈ మండలం అంటే నాన్నగారికి ఒక ప్రత్యేకమైన అభిమానమని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు. భయపడే నాయకులు కానీ కార్యకర్తలు కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో లేరని ఉండవు అని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. ఈనాడు కూటమి ప్రభుత్వ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను పెడుతున్నటువంటి ఇబ్బందులను అణిచివేతను కేసులను వడ్డీతో సహా చెల్లించే రోజులు ముందు ఉన్నాయని ఈ సందర్భంగా



ఆయన కార్యకర్తల హృదయాలలో ధైర్యమునింపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి చోటా పోటీ చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మూడు పార్టీలు ఏకమై కలిసివచ్చిన ఒంటరి పోరాటం చేస్తున్న ధీరుడు ధైర్యశాలి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు నియోజకవర్గంలోని ప్రతి గుమ్మం లో ప్రతి ఒక్కరితో మాట్లాడాలని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని గిరిబాబు కార్యకర్తల నాయకులకు తెలిపారు . ప్రతి ఒక్కరూ తారతమ్యాలను విడిచి పార్టీ గెలుపుకి సమిష్టిగా కృషిచేసి పాటుపడాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ పెన్షన్లు, సంక్షేమ పథకాలు అందించకుండా ప్రజలను తీవ్రంగా మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల మధ్యలోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్. ఎల్. సి. అంగూరి లక్ష్మీ శివకుమారి మాట్లాడుతూ 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రత్తిపాడు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా గెలిచేది ముద్రగడ గిరిబాబు అని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుందన్నారు. గెలుపు ఓటములు దేవుడు నిర్ణయిస్తాడని ఎవరో భయపడకుండా స్థానిక ఎన్నికల సమరానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఈ సందర్భంగా లక్ష్మీ కు శివకుమారి కార్యకర్తల హృదయాలలో ఉత్సాహాన్ని నింపారు. వృద్ధాప్య వితంతువుల వికలాంగుల పెన్షన్ల సృష్టికర్త వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా లక్ష్మి శివకుమారి గుర్తు చేశారు. రౌతులపూడి రాజా మాజీ జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, మాజీ ఎం.ఎల్.సి అంగూరి లక్ష్మీ శివకుమారి, రౌతులపూడి మాజీ ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌతులపూడి మండలంలో జిల్లా, మండల స్థాయిల్లో వివిధ పదవులకు నూతనంగా ఎంపికైన నాయకులకు, శ్రీ ముద్రగడ గిరిబాబు చేతుల మీదుగా వైఎస్సార్సీపీ అధికారిక ఐడీ కార్డులను అందజేశారు.

# పబ్లిక్ పాజిటివ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ పై సమీక్ష... పాల్గొన్న అధికారులు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,**

**ఏలేశ్వరం; సెప్టెంబర్ 30 (మీ వార్త విలేకరి) :**స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పబ్లిక్ పాజిటివ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల పరిధిలో వివిధ శాఖల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఆయా శాఖల పనితీరును పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ ఆధారంగా పరిశీలించి, లక్ష్యాల సాధనలో అధికారుల పనితీరును మెరుగు పరచాలని తెలిపారు.ఁనియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి, ప్రజల సమస్యలకు






ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం చూపాలని సూచించారు. రాష్ట్రంలోనే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉండేలా అధికారులు పనిచేయాలని సూచించారు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని, పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పెర్ఫార్మెన్స్ ఇండెక్స్లో మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల పనితీరు, సాధించిన లక్ష్యాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు , శంఖవరం రౌతులపూడి,మండలాల ప్రత్యేక అధికారులు టి,సిరిల్, వి వి వి సత్యనారాయణ, కే సూరిబాబు మండల అభివృధి అధికారులు రామరాజు వర్మ, కుమార్ బాబు, శివ రామకృష్ణ, నాగేంద్ర, తాసిల్దార్ కే కీర్తి, పలు శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోలీసు సేవలకు ఘన వీడ్కోలు

**145 ఏళ్లకు పైగా సమష్టి సేవలందించిన నలుగురు అధికారులకు సన్మానం**

**విధి పట్ల నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలు మరువలేనివి: ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు"**

**ఒంగోలు : అక్టోబర్ 1(మీ వార్త జిల్లా ప్రతినిధి)**పోలీసు శాఖలో దశాబ్దాలపాటు విధి నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆత్మీయ వీడ్కోలు పలికింది. ఉద్యోగ, స్వచ్ఛంద విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు.జిల్లా పోలీసు కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ "యు.నాగరాజు" 37 సంవత్సరాలు, పీసీఆర్ విభాగం ఎస్సై "కె.వేణుగోపాల్" 41 సంవత్సరాలు, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ ఎఎస్సై "ఎస్.కె. జిలానీ బాషా" 34 సంవత్సరాల 8 నెలలు, త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ హైకోర్టు లైజన్ ఎఎస్సై "ఎస్.రామారావు" 33 సంవత్సరాలు పోలీసు శాఖకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

**విధి నిర్వహణలో చెరగని ముద్ర**

ఈ సందర్భంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన అధికారుల సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి మంచి అధికారులుగా పేరు సంపాదించారని ప్రశంసించారు.

పోలీసు శాఖలో విధులు ఇతర ప్రభుత్వ శాఖలతో పోలిస్తే భిన్నంగా ఉంటాయని, ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పనిచేసే అవకాశం పోలీసు సిబ్బందికి లభిస్తుందని తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో వారు చూపిన నైపుణ్యం భవిష్యత్ తరాల పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**క్లిష్ట పరిస్థితుల్లోనూ సమర్థవంతమైన సేవలు**

వివిధ క్లిష్టమైన కేసులు, సవాళ్లతో కూడిన పరిస్థితులను మనోధైర్యంతో ఎదుర్కొని విధులను విజయవంతంగా



నిర్వహించారని ఎస్పీ కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభ సమయంలో చేపట్టిన చర్యలు, కోర్టు లైజన్ విధుల్లో చూపిన సమర్థతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో వారి సేవలు ప్రత్యేకంగా గుర్తుండిపోతాయని అన్నారు.

**కుటుంబ బాధ్యతలూ... విధి బాధ్యతలూ**

పోలీసు ఉద్యోగంలో విధి నిర్వహణ ఎంత కఠినమైనదైనా కుటుంబ బాధ్యతలను సైతం సమర్ధంగా నిర్వహించారని ఎస్పీ తెలిపారు. తమ పిల్లలకు మంచి విద్యను అందించి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దినందుకు అభినందనలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణతో బాధ్యతలు ముగిసినా పోలీసు కుటుంబంతో అనుబంధం మాత్రం కొనసాగుతుందని, భవిష్యత్తులో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**శాలువాలు, జ్ఞాపికలతో ఘన సత్కారం**

కార్యక్రమంలో విరమణ పొందిన అధికారులను జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమం భావోద్వేగంగా సాగింది.

కార్యక్రమంలో మార్కాపురం ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.యుగంధర్ బాబు, కందుకూరు డీఎస్పీ బాలసుబ్రమణ్యం, దర్శి డీఎస్పీ బాల మురళీకృష్ణ, సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం, పట్టిసీమ 11 కేవీ ఫీడర్లలో మరమ్మతు పనులు చేపట్టనున్నారు.



ఈ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. పోలవరం, రామయ్యపేట, కృష్ణారావుపేట, పట్టిసీమ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.ఫీడర్ల మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచే సమయంలో వినియోగదారులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర విద్యుత్ అవసరాలకు సంబంధించి వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.మరమ్మతు పనులకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.సరఫరా పునరుద్ధరణ పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ అందుబాటులోకి రానుంది.ఈ మేరకు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అహ్మద్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు.

# వరుపుల సాయి కిరణ్ ను పరామర్శించిన ఎంపీ, ఉదయ్ శ్రీనివాస్ ఎమ్మెల్యే సత్యప్రభ

**అండగా ఉంటామని హామీ**




ఏలేశ్వరం;/ప్రత్తిపాడు సెప్టెంబరు 30 (మీ వార్త ప్రతినిధి ):మండలంలోని లింగంపర్తి గ్రామంలో నియోజకవర్గ జనసేన పార్టీ మాజీ ఇంచార్జ్ స్వర్గీయ వరుపుల తమ్మయ్య బాబు కుమారుడు సాయికిరణ్ ను కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, కుడా చైర్మన్ తలాటం సత్య కలిసారు. ముందుగా స్వర్గీయ వరుపుల తమ్మయ్య బాబు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వరుపుల సాయికిరణ్ తో కాసేపు చర్చించారు. పార్టీ అండగా ఉంటుందని ఎంపీ ఉదయ్ కిరణ్ బరోసా ఇచ్చారు. సాయికిరణను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, తుని జనసేన నాయకులు యనమల కృష్ణుడు, ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మీసాల రాజు, గొర్ల నాగేశ్వరరావు, పెంటకోట శ్రీధర్, తదితరులు జనసేన టీడీపీ నాయకులు తమ్మయ్య బ ాబు అభిమానులు పాల్గొన్నారు.

# జనసేననేత వరుపుల సుబ్బారావును మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సత్యప్రభ, నెహ్రూ



**ఏలేశ్వరం; సెప్టెంబరు 30(మీ వార్త విలేకరి)** మండలం లోని లింగంపర్తి గ్రామంలో ఇటీవలే జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావును కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు, జగ్గంపేట,ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, జిల్లా పరిషత్ చైర్మన్ తుమ్మల బాబు, కుడా చైర్మన్ తలాటం సత్య, టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మేడిశెట్టి బాబి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, తుని జనసేననేత యనమల కృష్ణుడు,మర్యాదపూర్వకంగా కలిశారు, ఇటీవలే పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనపార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు. నివాసమూలో చేసిన అల్పాహార విందులో నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, తోపాటు జనసేన నాయకులను శాలువాతో సన్మానించి పులమలతోసత్కరించారు.ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడనై జనసేన పార్టీలో చేరానని తెలిపారు.నాకు అభినందనలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ బలోపేత దిశగా పనిచేస్తామని అన్నారు. కుటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతత్వంలో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందే దిశగా ప్రణాళికలు చేపడతామని ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు. వరుపుల సుబ్బారావుని కలిసిన వారిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతులు పెదబాబు, లింగంపర్తి,ధర్మవరం, సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, దాసం శేషారావు,మీసాలరాజు, బుద్ధరాజు గోపిరాజు, కర్ణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, దలే జ్యోతి, జోకా శ్రీను, చదలవాడ బాబి, గంగిరెడ్ల మణికంత, మేకల కృష్ణ, గొర్ల నాగేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# దేశ ప్రజల సమైక్యత కోసమే భారతీయ వికాస్ పరిషత్......

జాతీయ కన్వీనర్.... షా రూప్ చంద్ జైన్....

**మచిలీపట్నం, సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** ప్రపంచ దేశాలలో భారతదేశం ఎంతో ఎత్తుకు ఎదిగిందని భారతీయ వికాస్ పరిషత్ జాతీయ సేవా కన్వీనర్ షా రూప్ చంద్ జైన్ అన్నారు.బుధవారం మచిలీపట్నం భారతీయ వికాస్ పరిషత్ సమావేశం జగన్నాధపురం ఎస్. ఎస్. ఆర్ డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా జైన్ మాట్లాడుతూ భారతదేశం ఐక్యతను చాటి చెప్పడానికి నిరంతరం దేశవ్యాప్తంగా లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. మచిలీపట్నం శాఖ మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తిపై పోటీలు నిర్వహించి 200 మందికి బహుమతులు ఇవ్వటం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని, నేటి సమాజిక పరిస్థితిలలో నైతిక విలువలతో కూడిన విద్యలు ఆవశ్యకత ఎంతగానో



ఉందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల మెలకువతో ఉండాలని అన్నారు. టీవీలు సెల్ ఫోన్లు పిల్లలను దూరంగా ఉంచాలని, విద్యార్థులు దిశా నిర్దేశం చేసుకునే ఎదగాలని అన్నారు. భారతీయ వికాస్ పరిషత్ నైతిక విలువల కమిటీ చైర్మన్ వి హనుమంతరావు మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధిలో భారతీయ వికాస పరిషత్ భాగస్వామ్యం కావడం ఆనందదాయకమని అన్నారు సంస్థ ఉపాధ్యక్షులు కొత్తగుండు రమేష్,కార్యదర్శి వి.

నాగప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వందేమాతరం ని భారతీయ వికాస్ పరిషత్ ద్వారా పదివేల మందితో పాటించటం దేశభక్తి పై నిర్వహించిన పోటీలలో ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 200 మందికి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి వి.వి.రమణ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల సంఘ ఉపాధ్యక్షులు స్వామి, మాదిరెడ్డి బాబా, తల్లిదండ్రులు, పలు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బాలబాలికలు పాల్గొన్నారు.
.

# గాడాల ఎస్ఎంసి చైర్మన్ కర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గాఒగ్గి లక్ష్మీ వీరేంద్రలు ఏకగ్రీవం



**కోరుకొండ సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాడాల గ్రామంలో నిర్వహించిన స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా కర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా ఒగ్గి లక్ష్మీవీరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడ్డాల శివ, గడ్డంశెట్టి వెంకన్న, పడాల పండు, అధ్యక్షతన జరిగిన ఎస్ఎంసి ఎన్నికలలో వీరు గెలుపొందారు. ఇదిలా ఉండగా గెలుపొందిన చైర్మన్ వైస్ చైర్మన్ లకు, సభ్యులకు స్థానిక నాయకులు స్కూలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ సిబ్బందికి టీచర్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. గాడాల హైస్కూల్ నందు ఫిల్టర్ వాటర్ ప్లాంట్ కావాలని స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోరగా విద్యార్థుల సౌకర్యార్థం తక్షణమే వారం రోజుల లోపు వాటర్ ప్లాంట్ పూర్తి చేస్తామని ఎస్ఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ లుతక్షణమే పిల్లలకి ఫిల్టర్ వాటర్ అందిస్తామని ఒగ్గి లక్ష్మీవీరేంద్ర హామీ ఇచ్చామని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదం;

ఎమ్మెల్యే సత్యప్రభ.



**ఏలేశ్వరం;సెప్టెంబర్ 30:(మీ వార్త విలేఖరి)** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కొనియాడారు. యుటిఎఫ్ సీనియర్ నేత, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు లింగంపల్లి గణపతిరావు ఉద్యోగ విరమణ సభలో బుధవారం పాల్గొని ఆమె మాట్లాడారు. గణపతి రావు శిష్యురాలిగా చదువుకుని ఎమ్మెల్యేగా ఆయనను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వి ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ గణపతి రావు మాస్టారు నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు కాక యుటిఎఫ్ ద్వారా అనేక ఉపాధ్యాయ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు,సీనియర్ నేతలు మితకాని రాంబాబు,జి. సుంద్రరావు,ఎస్.రాజశేఖర్, మండలం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు బి.రాంబాబు,ఎస్.ప్రసాద్,టీ మురళి కృష్ణ,పాఠశాల హెచ్ఎం రాజశ్రీ,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంగవైకల్య బాధితుడికి అండగా స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్.

**మచిలిపట్నం.30 సెప్టెంబర్ (మీ వార్త ప్రతినిధి)** అండ కోసం ఎదురుచూస్తున్న అంగవైకల్య బాధితుడికి స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మానవత్వంతో స్పందించి మరోసారి సేవా స్ఫూర్తిని చాటుకుంది.నాగాయలంక మండలం కమ్మలమోడు గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ సాయి శ్యామ్ ప్రసాద్, (16) చిన్ననాటి నుంచే అంగవైకల్యంతో బాధపడుతూ, నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. తండ్రి లేకపోవడంతో కుటుంబానికి అండ కరువై, కనీస అవసరాలను సైతం స్వయంగా తీర్చుకోలేని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నాడు. శ్యామ్ ప్రసాద్ పరిస్థితిని అతని తల్లి స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రఫీ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో ఈరోజు మచిలిపట్నంలో బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు, కూరగాయలతో పాటు రూ.3,000 నగదును అందజేశారు.

ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. శ్యామ్ ప్రసాద్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంటనే తమ వంతు



సహాయం అందించామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.అలాగె ట్రస్ట్ వ్యవస్థాపకుడు షేక్ రఫీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ వితరణ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి వనజ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, ఆశ నాగ మౌనిక, మాదిరెడ్డి బాబా, కే. సుజాత, దుర్గా, కన్యా, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మల్లి, కనపర్తి ఆంథోనీ, రమేష్ (హైదరాబాద్), బోయిన నాగరాజు, నిర్విఘ్న ఇన్‌ఫ్రా చీతిరాల మురళీమోహన్, కే. రాజు, ఎం.డి. భాషి, ఎం.డి. రఫి, సామ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ రోడ్ లైన్స్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ ఉత్సవాలు

6000 మందికి అన్న సమారాధన

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక 23వ వార్డు రామచంద్రరావు పేటలో లక్కీ రోడ్ లైన్స్ యూత్, లక్కీ లేడీస్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.లక్కీ రోడ్ లైన్స్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ అధినేత కాట్రగడ్డ వెంకటేశ్వరరావు (లక్కీ రమేష్) సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం సుమారు 6,000 మందికి భారీ అన్న సమారాధన నిర్వహించారు.అక్టోబర్ 5న భారీ ఊరేగింపుతో నిమజ్జన ఉత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు లక్కీ రమేష్, వర్తనపల్లి కాశీ తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, జనసేన జిల్లా కార్యదర్శి మద్దాల మణికుమార్, కోడే త్రిరాజు వెంకటేశ్వరరావు, సింగలూరి శివ, రమేష్, నక్కా శివ, ఆకుల దుర్గ, తిడా ఉదయ్, హేమంత్, మాడెం శ్రీను, బండి రామారావు, కాకర్ల శ్రీను, బండి దుర్గాప్రసాద్ తదితరులు ఉత్సవ నిర్వహణకు సేవలందించారు.



# నెల్లిపాకలో 'ఆపరేషన్ త్రిశూల్' అవగాహన సదస్సు

గంజాయి నియంత్రణ, మహిళల రక్షణే పోలీసుల ధ్యేయం: ఎస్సై అప్పలరాజు



**ఎటపాక, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు స్పష్టం చేశారు. మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ త్రిశూల్' కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, యువతకు పలు సామాజిక అంశాలు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మహిళలు, యువతుల భద్రతకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, ఆపదలో ఉన్నప్పుడు డయల్ 112 లేదా స్థానిక పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. సమాజానికి తీవ్ర ముప్పుగా మారిన గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే రహదారి భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్ల విలువైన ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. సమాజానికి చీడపీడగా మారిన బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్తులకు హితవు పలికారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన








హెల్మెట్ ధరించాలి.. మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కళాబృందం

**కామారెడ్డి, రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కామారెడ్డి జిల్లా బస్టాండ్ ఆవరణలో బుధవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటలు, కళారూపాల ద్వారా ప్రయాణికులకు పలు సూచనలు చేశారు.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, ఇతర డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచారాన్ని 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులు, అనుమానాస్పద కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత**

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం సూచించింది. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

**మహిళల భద్రతకు షీ టీమ్**

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ నంబర్: 8712686094కు సమాచారం అందించవచ్చని తెలిపారు. అదేవిధంగా బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, బ్యాగులు, మొబైల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. దొంగతనాలు, మోసాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి షీ టీమ్ సభ్యులు పీసీ భూమయ్య, డబ్ల్యూపీసీ ప్రవీణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ అధినేత జగన్ ను కలిసిన మాజీ ఎంపీ అనురాధ

**అమలాపురం, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి )** మాజీ ముఖ్యమంత్రి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మాజీ ఎంపీ చింతా అనురాధ బుధవారం తాడేపల్లి లోని అయన స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పార్టీ పరిస్థితి,కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తో పాటు పలు అంశాలు పై జగన్ తో చర్చించారు.



# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**అమలాపురం, సెప్టెంబర్ 30 ( మీ వార్త ప్రతినిధి ):** జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో భాగంగా సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ షూటింగ్ బాల్ జిల్లా టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో ప్రదర్శించేందుకు ఈ పోటీలు మంచి వేదికగా నిలవనున్నాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని క్రీడాకారులను ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. సీనియర్స్ మెన్ మరియు ఉమెన్ విభాగాల్లో ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగనుంది. జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు నిర్ణీత సమయంలో హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో



జరిగే పోటీల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు, రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటేందుకు క్రీడాకారులకు ఇది మంచి అవకాశం కానుంది. రాష్ట్రస్థాయి పోటీలు గుంటూరులో వచ్చే నెల 11, 12 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అవసరమైన సూచనలు, శిక్షణ మరియు పోటీకి సంబంధించిన వివరాలను నిర్వాహకులు తెలియజేయనున్నారు.

క్రీడాకారులకు నిర్వాహకుల సూచనలు

క్రీడాకారులు పోటీలకు నిర్ణీత సమయానికి హాజరై అవసరమైన క్రీడా సామగ్రితో రావాలని నిర్వాహకులు సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే వివరాలను తెలుసుకోవాలని కోరారు. జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు క్రీడా నియమాలను పాటిస్తూ, ఇతర క్రీడాకారులను గౌరవిస్తూ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లాలో షూటింగ్ బాల్ క్రీడ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభ కలిగిన అనేక మంది క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.

వివరాలకు:
ఇన్‌చార్జ్: శ్రీమతి గంగుల లోవ లక్ష్మి
?? 9490488820
ఆర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ దొర్ల గణపతి రావు
?? 9177670560

క్రీడలపై ఆసక్తి ఉన్న సీనియర్స్ మెన్ మరియు ఉమెన్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నిర్వాహకులు కోరారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు నిర్వాహకులు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కొత్తూర్ -బి చక్కెర కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించాలి

**చెరకు రైతులకు టన్నుకు రూ.5,500 ధర నిర్ణయించాలి**

**మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం**




**జహీరాబాద్ భారతీయ వెలుగు సెప్టెంబర్ 30** జహీరాబాద్ నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల్లో చెరకు సాగు.దాదాపు 10 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతోందని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కొత్తూర్-బి వద్ద ఒకటి, మటూర్ వద్ద మరొకటిలి రెండు చక్కెర కర్మాగారాలు ఉన్నాయని, అయితే కొత్తూర్-బి వద్ద ఉన్న కర్మాగారం ప్రస్తుతం పనిచేయడం లేదన్నారు.మటూర్ వద్ద ఉన్న కర్మాగారం రోజుకు సుమారు లి3,000 టన్నుల చెరకును క్రష్ చేసే సామర్థ్యం కలిగి ఉందని స్థానిక అంచనాల ప్రకారం పేర్కొంటూ, అది 100 రోజులు పనిచేసినా సుమారు 3 లక్షల టన్నుల చెరకును మాత్రమే క్రష్ చేయగలదన్నారు. మటూర్ కర్మాగారం పరిధిలో రాయికోడ్, రేగోడు, వట్‌పల్లి మండలాలతో పాటు జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్, ఝరాసంగం, కోహీర్ మండలాల నుంచి కూడా చెరకు వస్తోందన్నారు. లిజహీరాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 2 లక్షల టన్నుల చెరకు మటూర్ కర్మాగారంలో క్రష్ అవుతుందని అనుకున్నా, మిగిలిన సుమారు 8 లక్షల టన్నుల చెరకు ఎక్కడికి వెళ్లాలి? అని నరోత్తం ప్రశ్నించారు. ఇప్పటికే ట్రైడెంట్ కర్మాగారం కార్యకలాపాలు నిలిచిపోవడంతో జహీరాబాద్ ప్రాంత రైతులు ఇతర ప్రాంతాలకు చెరకు తరలించాల్సి వచ్చినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి. ఈ పరిస్థితి మళ్లీ రాకుండా కొత్తూర్ కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించడం అత్యవసరమని ఆయన అన్నారు. ఎన్నికల హామీని అమలు చేయాలి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో మూసివేసిన చక్కెర కర్మాగారాలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ నాయకత్వం హామీ ఇచ్చిందని నరోత్తం గుర్తు చేశారు. అధికారం లోని కి వచ్చారు 3 సంవత్సరాలు కదా వస్తున్నది కానీ ఇచ్చిన హామీ మర్చిపోయారు. చెరుకు రైతులను వంచించారు. రైతులకు పెరుగుతున్న సాగు భారం ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడం, సాగునీటి కొరత ఎక్కువగా ఉండటం వల్ల చెరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నరోత్తం తెలిపారు. కోతకు సిద్ధమైన చెరకు కర్మాగారానికి తరలించడంలో ఆలస్యం జరిగితే రైతులకు మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఒక టన్ను చెరకు పండించడానికి సుమారు రూ.3,500 వరకు ఖర్చు అవుతోందని పెరుగుతున్న సాగు వ్యయాలను దృష్టిలో పెట్టుకుని, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకొని టన్ను చెరకు ధరను కనీసం రూ.5,500గా నిర్ణయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల అయోమయాన్ని వెంటనే తొలగించాలి కొత్తూర్-బి కర్మాగారం ఈ సీజన్‌లో ప్రారంభమవుతుందా? లేదా? అనే అయోమయంలో రైతులు ఉన్నారు. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా కర్మాగార యాజమాన్య ప్రతినిధులను, చెరకు రైతుల ప్రతినిధులను ఒకే టేబుల్‌పై కూర్చోబెట్టి స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి అని నరోత్తం డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లుకొత్తూరు బి చక్కెర కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించాలి. ఈ సీజన్‌లో రైతుల చెరకును సకాలంలో కొనుగోలు చేసి క్రషింగ్ చేయాలి. టన్ను చెరకు ధరను కనీసం రూ.5,500గా నిర్ణయించాలి. రైతులకు ముందుగానే కోత, రవాణా, క్రషింగ్ షెడ్యూల్ ప్రకటించాలి. ప్రభుత్వం, కర్మాగార యాజమాన్యం, రైతు ప్రతినిధులతో తక్షణ సమావేశం నిర్వహించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. తక్కువ వర్షపాతం, సాగునీటి కొరతను దృష్టిలో పెట్టుకుని చెరకు పంటను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. జహీరాబాద్ చెరకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా కొత్తూర్ బి కర్మాగారం ప్రారంభంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని, రైతులకు సరైన ధర సకాలంలో చెరకు కొనుగోలుకు హామీ ఇవ్వాలని వై. నరోత్తం కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ శివకుమార్ రామచంద్రారెడ్డి ఈశ్వరప్ప శంకరయ్య స్వామిదాస్ మల్లేష్ పవన్ రాథోడ్ పాల్గొన్నారు.

# రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి







**పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వి రాములు.** రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ లు విధిగా చేయించుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు డిజిటల్ అగ్రి కల్చర్ మిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే గుర్తింపు కార్డుకు విధిగా బుకింగ్ చేయించుకోవాలన్నారు. దీని వలన పి.ఎం. కిసాన్ నిధులు, రైతు భరోసా, పంట నష్టపరిహారం వంటి నగదు బదిలీలు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయన్నారు . రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూ॥లు బోనస్ పొందాలంటే పంట సాగు వివరాలు (క్రాప్ బుకింగ్) నమోదు చేయించుకోవాలన్నారు . రైతులు సకాలంలో రుణాలు చెల్లించి 3 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు అని అన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణ రావు, సామా జనార్ధన్ రెడ్డి, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూధన్ రావు, సి.ఇ.ఒ. జి. లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతలక్ష్మి జయంతిని పురస్కరించుకొని వృద్ధులకు బట్టలు పంపిణీ

తోరాటి శ్రీను



**కోరుకొండ సెప్టెంబర్ 30 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో తోరాటి అనంతలక్ష్మి జయంతిని పురస్కరించుకుని,రానున్న శీతాకాలం దృష్ట్యా వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు వారి కుమారుడు తోరాటి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనంతలక్ష్మి కి ముగ్గురు కుమారులు. తోరాటిశ్రీను,సత్యనారాయణ, దుర్గాప్రసాద్, లు గృహిణి గా తన జీవిత శైలిని కొనసాగించు సమయంలో 1990వ సంత్సరంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు ఆమెకి స్వప్నంలో కనిపించి గాదరాడ ఊరు శివారులో రోడ్డు ప్రక్కన ఉన్న వేప చెట్టు దగ్గర తనకి గుడి కట్టించు అని చెప్పి ఆ చెట్టులో అమ్మవారుతనలో ఐక్యం అయ్యారని,అప్పటి నుండి అనంతలక్ష్మిపై అమ్మవారు రావడం జరిగేదన్నారు. 1993వ సంత్సరంలో గుడి నిర్మాణం జరిగిందని,అప్పటి నుండి అమ్మవారి సేవలో, అమ్మవారి దాసురాలుగా కొనసాగుతూవచ్చారన్నారు. గ్రామ ప్రజలందరు కూడా ఒక అమ్మవారిగా భావించి, ఒక ఇంటి ఆడపడుచుగా భావించి మంచి చెడ్డలకి, సూచనలకు, శుభకార్యక్రమాలకి ఆవిడ ఆశీస్సులు ఉండాలని కోరుకొనేవారని, గ్రామప్రజలు, గ్రామపెద్దల సహాయ సాకరాలతో శ్రీ కనకదుర్గ అమ్మవారి జాతర జరిపించేవారన్నారు. అలా కొనసాగుతున్నతరుణంలో దురదృష్టం శాత్తు 30/09/2023న సాయంత్ర గుండె పోటుతో మరణించారని,అనంతలక్ష్మి ఏ లోకమంలో ఉన్నగాని వారి ఆశీస్సులు, మాకు, మా గ్రామప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని మేము మనస్ఫూర్తిగా కోరుకొంటున్నామని తెలిపారు.

## అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





**నర్సాపురం ; సెప్టెంబర్ 30 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణంలోని తెలగా కళ్యాణ మండపంలో సేవా సంకల్ప్ అభియాన్ బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, మాట్లాడుతూ చిన్నారుల పోషణ, ఆరోగ్యం, శారీరక--మానసిక ఎదుగుదల తదితర అంశాలపై చర్చించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యతను గన్న బత్తుల సత్యవతి వివరించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం మరియు పోషణ కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా దీదీలు అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా దీదీలను ఘనంగా సత్కరించి, సమాజ సంక్షేమం కోసం వారు అందిస్తున్న సేవలను బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల మత్స్యకార సహాయ సహకారాలు కార్పొరేషన్ చైర్మన్ మైల వసంతరావు వలవల నాని. మోచర్ల సత్య కృష్ణ. కొప్పర్తి నరేంద్ర. గునిశెట్టి సత్యనారాయణ. సంఘాని వెంకటేశ్వరరావు. తదితర ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు ఏకశిలా హాస్పిటల్ లో ఉచిత ఓపీ.. ప్రజలకు ఉచిత సీపీఆర్ శిక్షణ




**భారతీయ వెలుగు, హనుమకొండ, సెప్టెంబర్ 30:** యువతలోనూ గుండెపోటు ఘటనలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఏకాశిల ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆస్పత్రి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు, ఉచిత సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. రమేష్, మెడికల్ డైరెక్టర్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ అసిఫ్ ఇక్బాల్ ఎస్కే, జనరల్ మేనేజర్ శ్రీదేవి మాట్లాడారు.గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నిపుణులైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. గుండెపోటు సమయంలో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని డాక్టర్ అసిఫ్ ఇక్బాల్ తెలిపారు. ఇందుకోసం యువత, విద్యార్థులు, వాలంటీర్లు, సాధారణ పౌరులకు ఆస్పత్రిలో ఉచిత సీపీఆర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.ఆసక్తి ఉన్నవారు ఆస్పత్రిలో పేర్లు నమోదు చేసుకుని నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శిక్షణ పొందవచ్చన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని